ప్రజాశక్తి

మంగళవారం 3 జూన్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వేగంగా మలి విడత భూ సమీకరణ

- 24 వేల ఎకరాలకు చెందిన రైతులు సానుకూలం : మంత్రి
- రాజధాని విస్తరణపై ప్రకటన
- విమానాశ్రయం స్థలం ఎంపికపై సందిగ్ధం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత భూ సమీకరణకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ అంశంపై మున్సిపల్ మంత్రి నారాయణ తొలిసారిగా స్పందించారు. రెండో విడత భూ సమీకరణకు 44 వేల ఎకరాలను ప్రతిపాదించగా, ఇప్పటి వరకు 24 వేల ఎకరాలకు చెందిన రైతులు సానుకూలంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. మలివిడత భూ సమీకరణకు ఏర్పాట్లు చేయాలని సచివాలయంలో సోమవారం జరిగిన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. ఈసమావేశానికి సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. పెట్టుబడులు రావాలంటే 5 వేల ఎకరాల్లో విమానాశ్రయం అవసరమని మంత్రి నారాయణ తెలిపారు. స్మార్టు ఇండస్ట్రీస్, అంతర్జాతీయ క్రీడా నగరానికి ప్రస్తుతం ఉన్న 34 వేల ఎకరాలు సరిపోవని అన్నారు. భవిష్యత్తులో ఈమూడు ప్రాజెక్టులకు ప్రజాభిప్రాయ సేకరణతో భూ సమీకరణ చేస్తామన్నారు. ఇప్పటి వరకు 24 వేల ఎకరాలకు చెందిన రైతులు అంగీకంచారన్నారు. అయితే రాజధాని అమరావతిలో 2015లో చేసిన భూ సమీకరణ పరిధి 217 చదరపు కిలో మీటర్ల వరకే ఉందన్నారు. ఈ నేపథ్యంలో సిఆర్‌డిఎ నిబంధనల పరిధిని పెంచేందుకు త్వరలో అసెంబ్లీలో చర్చించాలని సమావేశంలో నిర్ణయించారు.

అంతేకాకుండా రాజధానిలో రైతులకు ఇచ్చిన సదుపాయాలే మలివిడత భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు కూడా ఇవ్వాలని దాదాపు నిర్ణయించారు. ఈనేపథ్యంలో మలివిడత భూ సమీకరణలపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో గల 20 గ్రామాల్లో భూ సమీకరణకు సన్నాహాలు ఇప్పటికే జరుగుతున్నాయి. తుళ్లూరు మండలంలో ఎంఎల్‌ఎ తెనాలి శ్రావణ్‌కుమార్, అమరావతి మండలంలో ఎంఎల్‌ఎ భాష్యం ప్రవీణ్ గ్రామ సభలు నిర్వహించి రైతులను మానసికంగా సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనను కొంత మంది వ్యతిరేకించారు కూడా. రాజధాని సమీపంలో ఉన్న మండలాల్లో (మిగతా 2లో)

ఎన్‌టిఆర్ జిల్లా జెసిగా ఇలక్కియ

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఇలక్కియ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ డా.జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన జాయింట్ కలెక్టర్‌కు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో

శ్రీ చైతన్య, విశ్వభారతికి ఆలిండియా ర్యాంకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, గుడివాడ

జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాల్లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. విజయవాడలోని శ్రీ చైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరీలో ఆలిండియా మొదటి ర్యాంక్‌తోపాటు నాలుగు ర్యాంకులు సాధించారని ఆ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీ కృష్ణ తెలిపారు. నగరంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా మురళీకష్ణ మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో 1, 3, 5, 6 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుండి ఆలిండియా స్థాయిలో ఓపెన్ కేటగిరీలో 100లోపు ముగ్గురు ర్యాంకులు సాధించారని తెలిపారు. డి.జ్ఞాన ఋత్విక్ 18వ ర్యాంకు, పి.హేమ సాయి సూర్య కార్తీక్ 26వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తమ విద్యా సంస్థలు అనుసరిస్తున్న విధానాల ద్వారానే మంచి ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.

భరత్‌చంద్ర

ఋత్విక్‌సాయి

కార్తీక్

విశ్వభారతి విద్యార్థికి 2వ ర్యాంక్

జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాల్లో తమ పూర్వ విద్యార్థి పల్లా భరత్‌చంద్రకు ఒబిసి కేటగిరిలో ఆలిండియా 2వ ర్యాంక్, ఓపెన్ కేటగిరీలో 21వ ర్యాంక్ సాధించినట్లు కృష్ణాజిల్లా గుడివాడలోని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. విశ్వభారతి ఇంగ్లీషు (మిగతా 2లో)

తిరువూరు ఛైర్ టిడిపి వశం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పదవిని టిడిపి కైవసం చేసుకుంది. స్థానిక కౌన్సిల్ హాల్లో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిణి మాధురి సోమవారం ఎన్నిక పక్రియ చేపట్టారు. వైసిపి నుండి ఛైర్మన్ అభ్యర్థిగా 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, టిడిపి నుండి మొన్నటి వరకు వైసిపిలో ఉన్న ఒకటో వార్డు కౌన్సిలర్ కొలికపోగు నిర్మల నామినేషన్ వేశారు. మొత్తం 20 మందికి 19 మంది కౌన్సిలర్లు హాజరవ్వగా టిడిపికి చెందిన ఎమ్మెల్యే (ఎక్స్‌అఫిషియో ఓటు)తో కలిపి 11 మంది నిర్మలకు ఓటు వేస్తూ చేతులెత్తారు. మోదుగు ప్రసాద్‌కు ఓటు వేస్తూ తొమ్మిది మంది వైసిపి కౌన్సిలర్లు చేతులెత్తారు. రెండు ఓట్ల మెజారిటీతో నిర్మల ఛైర్‌పర్సన్ గా గెలుపొందినట్లు ప్రిసైడింగ్ అధికారిణి ప్రకటించారు. అనంతరం నిర్మలతో ప్రమాణ స్వీకారం చేయించారు. సిఐ గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన నిర్మలను, ఆమెను ఎన్నుకున్న కౌన్సిలర్లకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తిరువూరు పంచాయతీతో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరించే విధంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామన్నారు.



ఛైర్‌పర్సన్‌ను, కౌన్సిలర్లను సన్మానిస్తున్న ఎంపి కేశినేని చిన్ని

వైసిపి నుంచి ఏడుగురు సస్పెన్షన్

వైసిపి జారీ చేసిన విప్ ధిక్కరించిన ఏడుగురు కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు వైసిపి తిరువూరు నియోజవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ వెల్లడించారు. కొలకపోగు నిర్మల, కస్తూరిబాయి, పరసా సత్యనారాయణ మూడు దుర్గారావు, దార నీలిమ, (మిగతా 2లో)

'శాతవాహన' భూములను కాపాడాలి

ప్రిన్సిపాల్‌ను కిడ్నాప్ చేయించిన ఆలపాటిపై చర్యలు తీసుకోవాలి

శాతవాహన కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి, మహిళా సంఘాల నేతలు : మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

విజయవాడ నగరంలోని శాతవాహన కళాశాల ప్రిన్సిపాల్‌ను కిడ్నాప్ చేయించిన కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి సభ్యుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, ఐద్వా, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు నగర కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కళాశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వరరాజు, ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్‌కు సైతం రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలకు చెందిన వందల కోట్ల విలువైన సొసైటీ భూమిని కబ్జా చేయాలని ఎంఎల్‌సి ఆలపాటి 2015 నుండి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కె.సరోజ, ఎస్‌కె షకీలా, ఆశ, కుమారస్వామి, మాధవ్, ఇ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ వందల కోట్ల విలువైన ఈ భూమి వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందన్నారు. కళాశాల భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని డిగ్రీ, ఇంటర్ కళాశాలలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు భూపతి రమణారావు, పి.కృష్ణ, సిపిఐ నగర నాయకులు లంకా దుర్గారావు, ఎన్.వీరభద్రరావు పాల్గొన్నారు.

... పూర్తి వార్త మెయిన్‌లో

మొదటిపేజీ తరువాయి

వేగంగా మలి విడత భూ సమీకరణ

రోడ్డు పక్కన భూములకు అధిక ధరలు ఉండటం, లోపల భూములకు తక్కువ ధరలు ఉండటం వల్ల ఇద్దరికీ ఒకే ప్యాకేజి ఎలా అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. తమకు కూడా 29 గ్రామాల పరిధిలోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని, కౌలు తక్షణం రూ.50 వేలు ఇవ్వాలనే డిమాండ్లను రైతులు తెరపైకి తెచ్చారు. వడ్డమానులో ప్రధాన రైల్వే స్టేషన్ ఏర్పాటవుతుందని చెబుతున్నారు. రైల్వే లైను కోసమే భూ సమీకరణ ఇటీవల ఎంఎల్ఎ శ్రావణ్‌కుమార్ గ్రామసభ నిర్వహించారు. అయితే 10 ఏళ్ల క్రితం 29 గ్రామాల నుంచి 30 వేల మంది రైతుల నుంచి తీసుకున్న భూములకు ఇంత వరకు అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇవ్వలేదని, ముందు వారి సంగతి చూడాలనే వాదన కూడా తెరపైకి వచ్చింది. అయితే రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత 44 వేల ఎకరాల భూమి సమీకరణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఆచితూచి వ్యవహరిస్తూ వచ్చింది. సోమవారం ఏకంగా సిఆర్‌డిఎ సమావేశంలో మంత్రి చేసిన కీలక ప్రకటనతో మలివిడత భూ సమీకరణపై కొంత స్పష్టత వచ్చిందని రైతులు చెబుతున్నారు. అయితే అంతర్జాతీయ విమానాశ్రయానికి 4,500 ఎకరాలు, వ్యాపార కార్యకలాపాలకు 2,500 ఎకరాలు, రైల్వే లైను, ఇతర నిర్మాణాలకు మరో 3,500 ఎకరాలు అవసరమని మంత్రి నారాయణ గతంలో అంచనా వేశారు. కానీ ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాల సమీకరణ వైపు మొగ్గుచూపుతున్నట్టు తాజా వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. అయితే విమానాశ్రయం ఎక్కడ నిర్మిస్తారనేది ఇంకా స్పష్టత రాలేదని అధికారులు చెబుతున్నారు. రావెల, నంబూరు, తాడికొండ, పేరేచర్ల తదితర ప్రాంతాలను విమానాశ్రయానికి ఎంపిక చేసినట్లు ప్రచారం జరిగినా ఇంత వరకు స్థలం మాత్రం ఎక్కడ అనేది నిర్ణయించలేదు.

తిరువూరు 'చైర్' టిడిపి వశం

కె.సుందర్ కుమారి, పసుపులేటి శేఖర్‌బాబులను టిడిపి బలపరిచిన అభ్యర్థికి ఓటేసినందుకు సస్పెండ్ చేసినట్లు చెప్పారు. స్థానిక శాంతినగర్‌లోని ఆయన నివాసంలో వైసిపి కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తిరువూరు పంచాయతీ చైర్‌పర్సన్ ఎన్నికకు సోమవారం నిర్వహించిన ఉపఎన్నికల్లో టిడిపి దుష్ట రాజకీయాలకు పాల్పడిందన్నారు. వైసిపికి చెందిన కొంతమంది కౌన్సిలర్లను సంతలో పశువుల మాదిరిగా కొనుగోలు చేసి చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నామని టిడిపి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. న్యాయబద్ధంగా, నైతికంగా వైసిపినే విజయం సాధించిందని స్వామిదాస్ స్పష్టం చేశారు.

శ్రీచైతన్య, విశ్వభారతికి ఆలిండియా ర్యాంకులు

మీడియం స్కూల్ డైరెక్టర్ ఆర్.మంజులతో కలిసి ఆయన సోమవారం పాఠశాల ఆవరణలో మీడియాతో మాట్లాడారు. తమ విద్యార్థులు 100లోపు ఏడుగురు, 1000లోపు 29 మంది ఆలిండియా ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. కె.ప్రణయ్ ఆలిండియా 23వ ర్యాంక్, బి.చాణుక్య 78వ ర్యాంక్, డి.బలరామ్‌నాయుడు 98వ ర్యాంక్ సాధించారని తెలిపారు.

ఎస్ఎన్ పురం పిఎస్‌కు మంత్రి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ

అత్యాధునిక వసతులతో నిర్మించిన విజయవాడ సత్యనారాయణపురం పోలీసుస్టేషన్ నూతన భవనాన్ని సోమవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ముత్యాలంపాడు జి.ఎస్.రాజు రోడ్‌లో నిర్మించిన ఈ స్టేషన్లో అధికారుల రూమ్లు, సెంట్రీ, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ లతోపాటు సిడిఆర్ అనాలసిస్, సైబర్ క్రైమ్, సిసిటిఎన్ఎస్, ఎల్‌హెచ్ఎంఎస్, ఫెసియల్ రికగ్నైజేషన్ కెమెరాలు తదితర విభాగాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు సిబ్బంది కోసం జిమ్, పిల్లల కోసం ప్రత్యేకమైన ప్లే రూమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి అనిత పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ నేరస్థుడు నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటలలోపే నేరస్థుడిని గుర్తించేలాగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమా మహేశ్వరరావు, డిసిపిలు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్ పాల్గొన్నారు.

వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడండి

ప్రజాశక్తి-వియవాడ: వర్షపునీటి నిల్వలు రోడ్డుపై ఉండకుండా చర్యలు తీసుకునేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ కష్ణవేణి క్లాత్ మార్కెట్ ఔట్ఫాల్ డ్రైన్, ఆర్టీసీ రోడ్ వర్క్ షాప్ అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల పైన నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకునే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. అవుట్ఫాల్ డ్రైన్లో, ఎటువంటి వ్యర్థాలున్నా త్వరితగతిని తొలగించాలని, డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం చేస్తుండాలన్నారు. వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రజారోగ్యం ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ పరిష్కారం తమకు తెలిపేందుకు వెనకాడరాదని వారిని సూచించారు. అనంతరం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లో గల అన్న క్యాంటీన్ పరిశీలించారు. అన్న క్యాంటీన్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని పారిశుధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు.

రిటైర్డ్ సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థలో గత నెల 31న ఉద్యోగ విరమణ పొందిన పలువురిని నగర కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఘనంగా సన్మానించి, వారిని అభినందించారు. ఎస్టేట్ విభాగంలోని సూపరింటిండెంట్ గంటా మేరీ ప్రశాంతి, ప్రజారోగ్య విభాగంలోని శానిటరీ సూపర్‌వైజర్ (ఎస్-ఎస్) ఆర్ ఓబేశ్వరరావు, ఇంజినీరింగ్ విభాగం జెటిఒ పివిస్‌పిఆర్ శర్మ, అకౌంట్స్ విభాగం ఆఫీసు సబార్డినేట్ జి ధనలక్ష్మి, ఎస్టేట్ విభాగంలోని జెవి శ్రీనివాస్‌లతో కొద్దిసేపు కమిషనర్ సమావేశం నిర్వహించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

యోగాకు సమయం కేటాయించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: మనసు, శరీర సంబంధాన్ని మెరుగ్గా అనుసంధానించి జీవన నాణ్యతకు, శ్రేయస్సుకు ఉపయోగపడే సరళ యోగా అభ్యసనానికి రోజులో తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పారిశుధ్య కార్మికులకు సూచించారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, వివిధ శాఖల అధికారులు, పారిశుధ్య కార్మికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఉదయం విధులకు ఉపక్రమించే ముందు వీలున్నంత సమయాన్ని యోగాకు కేటాయించాలని, దీనివల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరి ఉత్సాహంగా పనిచేసేందుకు వీలుంటుందన్నారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌లో చాలా సరళమైన ఆసనాలు ఉన్నాయని.. వీటిని చాలా తేలిగ్గా ప్రాక్టీస్ చేయొచ్చన్నారు. ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా సమాజంలోని ప్రతివర్గానికి యోగా విశిష్టతను వివరించి, ఆయా వర్గాల ప్రజలు జీవితాంతం యోగాసనాలను ఆచరించి ఆనందంగా జీవించేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని వివరించారు.

లింకు డాక్యుమెంట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం గ్రామ కాపురస్తులు అయిన కుడుముల ద్విజ్ S/o సురేష్. నాకు జి కొండూరు మండలం గురాజుపాలెం గ్రామంలో ఆర్. ఎస్. నెం.1/1 దాఖల య.5-04 సెంట్లుభూమి కలదు. నా పేరుతో దఖల దస్తావేజు రాయించి మైలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం.6941/2022 గా రిజిస్టర్ పొంది ఉన్నాను. సదరు భూమికి సంబంధించి లింకు డాక్యుమెంట్ నెం.111/1987 గామైలవరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడింది. ఈ భూమికి సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లను ఇటీవల ద్విచక్ర వాహనంపై మైలవరం సెంటర్ కు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయింది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల ఈ నెంబర్ను 7893560123 సంప్రదించగలరు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 117 అర్జీలు వచ్చాయని, అర్జీలను సత్వరం పరిష్కరించడం ఎంత ప్రధానమో నాణ్యతతో పరిష్కరించడం అంతకంటే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్య పరిష్కారం అనేది స్వర్ణాంధ్ర సాకారానికి పునాది కాగలదని, ఈ విషయాన్ని గమనించి అర్జీల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

అర్జీలకు పరిష్కారం చూపాలి : కమిషనర్

ప్రజల నుంచి స్వీకరిస్తున్న వినతిపత్రాల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ప్రధాన కార్యాలయంతో పాటు మూడు జోనల్ కార్యాలయాల్లో ప్రజాఫిర్యాదుల వేదిక కార్యక్రమం జరిగింది. చిట్టినగర్‌లోని సర్కిల్ వన్ కార్యాలయంలో ఉంటూ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధమ కార్యాలయం జోనల్ 2, 3 కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను పర్యవేక్షించారు. ప్రజలకు సంతప్తికరమైన, శాశ్వతమైన పరిష్కారం అందించేటట్టుగా ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం వారి సమస్యలను తెలియపరిచే పురం ఇతర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను కూడా కచ్చితంగా పరిష్కరించాలని, ఇప్పటివరకు పురమిత్రలో నమోదైన సమస్యలను పరిశీలించి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
E.P. 1/2024 in O.S. 220/2017

బిట్వీన్
బండేల చక్రవర్తి, ... డిహెచ్‌ఆర్
మరియు
కొడాలి రామకోటేశ్వరరావు, తండ్రి : లేటు నాగేశ్వరరావు, డోర్ నెం. 1-130, పునాదిపాడు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా. .... జెడిఆర్

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ తాలూకు స్థిరాస్తిను ది.18-6-2025 తేదీన ఉదయం 10-30 గం. నుండి పై కోర్టులో వేలం జరుగును. కావలసిన వారు పాటలో పాల్గొని పాడుకొనవచ్చునని తెలియజేయుటమైనది.

షెడ్యూలు
కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామంలో వున్న ఆర్.ఎస్.నెం.358/1 గల 60.5 చ.గజాల ఖాళీ స్తలమునకు హద్దులు.
తూర్పు : కడియం రజని స్థలము
దక్షిణం : కొడాలి మృత్యుంజయరావు స్థలం
పడమర : పంచాయతీ బజారు
ఉత్తరం : పంచాయతీ బజారు
డిహెచ్‌ఆర్ విలువ : రూ. 5,52,426/-
అమీనా విలువ : రూ. 6,50,000/-
మార్కెట్ విలువ : రూ. 6,05,000/-
వాయిదా : 18-6-2025
ఫరదర్ హియరింగ్ : 25-6-2025

ఇట్లు
పి.ఎన్.పి. కళ్యాణ్‌తిలక్,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 9440197815.

ప్రకటన
మహారాజశ్రీ ప॥గో॥జిల్లా 5వ అదనపు జిల్లా జడ్జి ఏలూరు వారి కోర్టులో
E.P.No. 176/2025
A.C.No. PR/SF 206/2022

Between:
M/S. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ
...డిక్రీహోల్డరు
మరియు
అల్లూరి ఏడుకొండలు మరియు వగైరాలు
...జడ్జిమెంటు డెటార్లు
To: Jor No. 1:
అల్లూరి ఏడుకొండలు, S/o. నూకయ్య, D.No. 8-203-204, శ్రీనివాస నగర్, తాడిగడప, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నంబరు E.P. గ్రంథంలో అవార్డు మొత్తం వసూలు నిమిత్తం షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుట ద్వారా వసూలు చేయమని పిటీషను దాఖలు చేసినందున యిందు విషయమై మీకు కోర్టువారు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖంగా మీకు నోటీసు అమలుకు **ది. 17-06-2025 వ తేది** వాయాదా అయివున్నది. కావున సదరు వాయిదా తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

E.P. రాజు
ఏలూరు **A. శివన్నారయణ**
ది.02-06-2025 న్యాయవాదులు, ఏలూరు

ప్రకటన
మహారాజశ్రీ ప॥గో॥జిల్లా 5వ అదనపు జిల్లా జడ్జి ఏలూరు వారి కోర్టులో
E.P.No. 175/2025
A.C.No. PR/SF 376/2022

Between:
M/S. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ
...డిక్రీహోల్డరు
మరియు
అల్లూరి ఏడుకొండలు మరియు వగైరాలు
...జడ్జిమెంటు డెటార్లు
To: Jor No. 1:
అల్లూరి ఏడుకొండలు, S/o. నూకయ్య, D.No. 8-203-204, శ్రీనివాస నగర్, తాడిగడప, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నంబరు E.P. గ్రంథంలో అవార్డు మొత్తం వసూలు నిమిత్తం షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుట ద్వారా వసూలు చేయమని పిటీషను దాఖలు చేసినందున యిందు విషయమై మీకు కోర్టువారు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖంగా మీకు నోటీసు అమలుకు **ది. 17-06-2025వ తేది** వాయాదా అయివున్నది. కావున సదరు వాయిదా తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

E.P. రాజు
ఏలూరు **A. శివన్నారయణ**
ది.02-06-2025 న్యాయవాదులు, ఏలూరు

మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

4న 'వెన్నుపోటు దినం'ను విజయంతం చేయండి : కైలే

ప్రజాశక్తి - పామర్రు : వైసిపి అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి పిలుపుమేరకు జూన్ 4న నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పామర్రునియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తన నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇచ్చిన హామీలను అమలుపరచలేదన్నారు. వెన్నుపోటుకు అంబాసిడర్ అయిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పంచాయతీ ఉప సర్పంచ్ దేవీ రెడ్డి బాల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పక్కా గృహం నిర్మిస్తాం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని కపిలేశ్వరపురంలోని అగ్నికి ఆహుతైన కొడాలి నాగేంద్రబాబు ఇంటిని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగేంద్రబాబుకు ప్రభుత్వం నుండి సహాయం అందజేస్తామని, పక్క గృహం నిర్మాణానికి సహకరిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతోందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి కోటేశ్వరావు, కొల్లిపరబాబి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఏ వర్ల

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (హనుమాన్ జంక్షన్) : అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం గుర్తింపు కార్డులు ఉన్న కౌలు రైతులతో పాటు గుర్తింపు కార్డులు లేని కౌలు రైతులకు ఇవ్వాలని కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు కోరారు. సోమవారం కౌలు రైతు సంఘం ఆద్వర్యంలో బాపులపాడు మండల తాసిల్దార్‌కు కౌలు రైతుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం 80శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారని, వీరంతా వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి అనేక ప్రకతి వైపరీత్యాలు ఎదుర్కొంటూ వ్యవసాయం సాగు చేస్తున్నారని అన్నారు. అటువంటి కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన పంటకు పెట్టుబడి సాయం, అన్నదాతా సుఖీభవ 20వేల రూపాయలు, గుర్తింపు కార్డు లేని వాస్తవ కౌలు రైతులను రైతు సేవా కేంద్రం ద్వారా గుర్తించి ఇవ్వాలని కోరారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణ స్వామి మాట్లాడుతూ భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ రాయితీలు అమలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదు నాగేశ్వరరావు, సురగాని సాంబశివరావు, కైలే ఏసుదాసు, టి నరేష్, ఎం వి రావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం

ఉంగుటూరు మండలంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారి సహకారంతో వికసిత కృషి సంకల్ప అభియాన్ సదస్సును నిర్వహించారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ సస్యపోషణ, సస్యరక్షణ సాంకేతికంగా చేపట్టటం ద్వారా పురుగు మందుల అవశేషాలు లేకుండా పంట ఉత్పత్తులను సాగు చేయవచ్చని అన్నారు. ఘంటసాల కె.వి.కె. ద్వారా రైతులకు ఇచ్చే సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, ప్రకతి వ్యవసాయం కష్ణాజిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. పార్ధసారధి, పామాయిల్ పంటమీద డాక్టర్ కళ్యాణ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అదునాతన పద్ధతుల్లో వ్యవసాయం సాగు చేయడం ద్వారా మంచి దిగుబడి లభిస్తుందని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ బి నవీన్ అన్నారు. మండలంలోని ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్ట్ లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన అవగాహనా సధస్సుకు మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, డాక్టర్ శైలజ, డాక్టర్ అనిత, జిల్లా వనరుల కేంద్రం నుండి జ్యోతి రమణి పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం యాదవ లేళ్లగరువు గ్రామంలో శ్రీ కుంభం వారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ మడుగుల అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో సోమవారం పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారులు అభిషేకం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి, పుప్పాల భద్రయ్య, గోపి నాగ బాబు, ఆలయ కమిటీ సభ్యులు కుంభం నాగ బాబు, కుంభం శ్రీనివాసరావు, కుంభం వంశస్థులు పాల్గొన్నారు.

'మీకోసం'లో 151 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అర్జీదారుల్లో ప్రతికూల స్పందన రాకుండా వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని, పరిష్కరించిన అర్జీలను సజావుగా ఆడిట్ చేయాలని డిఆర్ఓ కె చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు.సోమవారం డిఆర్ఓ నగరంలోని కలెక్టరేట్ సమావేశం హాలులో కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి, సర్వ శిక్ష ఏపీసి కుమిదినీతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించి ప్రజల నుండి 151 అర్జీలు స్వీకరించారు. తొలుత డిఆర్ఓ అధికారుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 23,456 అర్జీలు రాగా ఇప్పటివరకు 21,693 అర్జీలు పరిష్కరించడం జరిగిందని మిగిలిన 1763 అర్జీలను కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో క్షేత్రస్థాయి సిబ్బంది మాట్లాడేటప్పుడు సంభాషణ శైలి సరిగా ఉండడం లేదని, ఇకనైనా మర్యాదపూర్వకంగా మాట్లాడేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గడువు దాటిన అర్జీలు 17 ఉన్నాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజు, ఆర్ అండ్ బి అధికారి లోకేష్, గహ నిర్మాణ అధికారి వెంకటరావు, ఉద్యాన అధికారి జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసు కొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి కష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఏ సమస్య అయిన నేరుగా పోలీస్ వారికి తెలియజేస్తే చట్ట పరిధిలో విచారణ నిర్వహించి వారికి న్యాయం చేయడానికి పోలీస్ శాఖ ఎల్ల వేళల సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని, వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లా మొత్తం 38 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి గంగాధరరావు

యువతి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నాగాయలంక : అనుమానాస్పదస్థితిలో యువతి మృతి చెందిన ఘటనపై నాగాయలంక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం నాగాయలంక మండలం పరచివర గ్రామ శివారు మెరకపాలెం గ్రామానికి చెందిన కర్ర కుమారికు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె అయిన అనూష(18) ఇంటర్ వరకు చదివి ఇంటి వద్ద ఖాళీగా ఉంటోంది. అనూష తల్లి కుమారి గుల్లలామోదలో ఉన్న లైట్ హౌస్ దగ్గర పనిచేస్తుంటుంది. 15 రోజుల క్రితం కుమారి తన ఉద్యోగ నిర్వహణ నిమిత్తం లైట్ హౌస్‌కు వెళ్లింది. ఇంట్లో ఒక్కతే ఉన్న అనూష ఈనెల ఒకటో తేదీన సాయంత్రం ఇంటిలో ఉన్న ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం 2025 యోగాంధ్ర జిల్లాస్థాయి యోగాసనాలు చేస్తున్న సమయంలో స్టేడియం బయట వైపు ఉన్న చింతల కాలువ, అల్లూరి సీతారామరాజు బొమ్మ వద్ద ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ అగ్నిప్రమాదానికి గురయ్యింది. వెంటనే స్పందించిన గుడివాడ అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాన్ని తీవ్రస్థాయి అవ్వకుండా నియంత్రించారు. వెంటనే స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పిందని ట్రాన్స్ఫార్మర్ పక్కన రావిచెట్టు ఉండడం వల్ల ఎండిన ఆకులు రాలి పడటం వల్ల ట్రాన్స్ఫార్మర్ నుండి స్పార్క్ వచ్చి ఆకులపై పడి అగ్ని ప్రమాదం సంభవించిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం రామ్‌నగర్‌కు చెందిన సిపిఎం అభిమాని కాసర్నేని ధనుంజయరావు (ధను)(95) సోమవారం వృద్ధాప్య సమస్యతో స్వగృహంలో మరణించారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పార్టీ కార్యక్రమాలకు ఆర్థికంగా సహకారం అందించే వారు. జీవితమంతా పార్టీ అభిమానిగానే ఉన్నారు. సిపిఎం నాయకులు గుండి మెడ ఉదయభాస్కరరావు, పఠాన్ సర్దార్, మాదిరెడ్డి చిన్న, సైకిల్ షాప్ దాదా, బ్రహ్మాచారి, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని స్మశాన వాటికలో ధనుంజయరావు భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

గుండెపోటుతో మాజీ ఎంపిపి మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల మాజీ ఎంపీపీ కోగంటి ధనుంజయ గుండెపోటుతో సోమవారం గుడివాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా అనేక సేవా కార్యక్రమాలు చేశారు. వీరికి ఇద్దరు మగపిల్లలు. వారి సతీమణి ప్రస్తుతం కుచ్చికాయలపూడి గ్రామ సర్పంచ్‌గా సేవలందిస్తున్నారు. కోగంటి అంత్యక్రియలు మంగళవారం ఉదయం వారి స్వగ్రామం కుచ్చి కాయలపూడి గ్రామంలో జరుగుతాయని బంధువులు తెలిపారు.

కోగంటి ధనుంజయ (ఫైల్

జెఇఇలో శ్రీనిధి విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) పరీక్ష ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జెఇఇ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో తిరువూరు శ్రీ నిధి జూనియర్ కళాశాల విద్యార్థి వెనీల్ జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు 1314 సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ వేగి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. శ్రీ వాహిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఉటుకూరు సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు అభినందించారు.

నాగభూషణం

రామిరెడ్డి

హరీష్ గుప్తా

లయన్స్ క్లబ్ మైలవరం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం నూతన కార్యవర్గాన్ని సోమవారం పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ ఛైర్మన్ (పిఎంసిసి) ఎస్‌విఎస్ నివృత్‌రావు అధ్యక్షతన ఎస్‌విఎస్ హౌస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులుగా చనమోలు నాగభూషణం, సెక్రటరీగా శీలం రామిరెడ్డి, ట్రెజరర్‌గా చలువాది గుప్త హరీష్ కుమార్, జోన్ ఛైర్మన్ (జెడ్ సి)గా తిరుమల శెట్టి శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌విఎస్.నివృత్ రావు మాట్లాడుతూ లయనిజమనేది ప్రపంచవ్యాప్తంగా ఉందని, లయనిజమంటే సేవ చేయటం అన్నారు. గతంలో మైలవరం లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు డయాలసిస్ కేంద్రం, వైకుంఠధామం, ఉచిత కంటి పరీక్షల శిబిరం వంటి పర్మినెంట్ ప్రాజెక్టులను ఏర్పాటు చేశామన్నారు. అలాంటి ప్రాజెక్టులు చిరస్థాయిగా గుర్తుండి పోతాయన్నారు. మైలవరం లయన్స్ క్లబ్ ద్వారా ముందు ముందు గుర్తుండి పోయేలా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. వారిలో పిఎంసిసి ముల్పూరి ఉపేంద్ర, జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి, జోన్ ఛైర్మన్ జాస్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, లయన్స్ మెంబర్లు లేళ్ల ఏడుకొండలు, తాడేపల్లి వెంకటేశ్వరరావు, మేడసాని కిషోర్, పి.రాజారెడ్డి, మద్దినేని శ్రీను, ఆలమూరు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి - నందిగామ : మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు సోమవారం చందర్లపాడు మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఏజెన్సీ జిల్లా కార్యదర్శి ఎ.సుశీల మాట్లాడుతూ తక్షణమే మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. బిల్లులు రాక కార్మికులు అప్పుల బారిన పడ్డారని ఈ వరఖానికి తక్షణమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం చందర్లపాడు మండల విద్యా శాఖాధికారి శ్యామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ కార్మిక నాయకులు జాని, మౌల్వి తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒ శ్యామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు

భ్రమరాంబపురం ఇళ్లకు రిజిస్ట్రేషన్లు చేయాలి : సిపిఎం వినతి

ప్రజాశక్తి - విజయవాడ : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంటున్న కృష్ణలంక 22వ డివిజన్ భ్రమరాంబపురం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు, జి.ఓ 119 ననుసరించి కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి దశాబ్దాల తరబడి నివాసాలున్న ఇళ్లకు బిల్డింగ్ ప్లాన్లు మంజూరు చేయాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్, తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ కృష్ణలంక 22వ డివిజన్‌లో 1,200 కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా సొంత ఖర్చులతో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారన్నారు. బిఫారం పట్టాలను 1996లో అప్పటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పిల్లల చదువు, పెళ్ళిళ్ళు, అనారోగ్యం వంటి అత్యవసర సమయాల్లో కూడా ప్రభుత్వం ఇచ్చిన బి ఫారం పట్టాలను ఆసరా చేసుకుని ఏ బ్యాంకు ఋణాలను ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రాంతం స్మశాన వాటిక స్థలంగా రెవిన్యూ రికార్డ్స్‌లో ఉన్నందున ఈ సమస్య దీర్ఘకాలంగా పరిష్కారం కావడం లేదని అన్నారు. దీనిని మార్పు చేస్తే పరిష్కారం అవుతుందని గతంలో ఉన్న కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు తెలిపారన్నారు. గత ప్రభుత్వాలు ఈ విషయమై హామీ ఇచ్చినా నెరవేరలేదన్నారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న కాశీనాథ్

ఇటీవల ప్రభుత్వం అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల రెగ్యులరైజేషన్ కోసం జి.ఓ.30 విడుదల చేశామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆ ప్రకారం కృష్ణలంక భ్రమరాంబపురంలోని ఇళ్లకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి త్వరగా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, కోరాడ రమణ, స్థానిక నాయకులు కాయల లక్ష్మణ, వాజా శ్రీనివాస్, ఆనంద్, కసర లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి ప్రజలను కాపాడాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కబ్జాదారుల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ బోయి సత్యబాబు అన్నారు. భవానీపురం కబేళా ప్రాంతంలో మున్సిపల్ రోడ్డును మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం జమలయ్య ఆక్రమించారని సత్యబాబు అన్నారు. కార్పొరేషన్ స్థలాలను కబ్జా చేస్తున్నారని స్థానికులు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌కి పలుమార్లు ఫిర్యాదు చేశారన్నారు. నాలుగు నెలలుగా ఈ ప్రాంత ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని పరిస్థితుల్లో సిపిఎం పశ్చిమ నగర కమిటీ మున్సిపల్ కమిషనర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సత్యబాబు తెలిపారు. స్పందించిన కమిషనర్ అధికారులు ఎట్టకేలకు పోలీస్ బందోబస్తుతో రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఈ ప్రాంత అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకటరమణ, కళ్యాణ్ ఇళ్లపై కుట్రపూరితంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ జమలయ్య కుటుంబ సభ్యులు బండ రాళ్లు కర్రలతో దాడి చేశారన్నారు. వారు ఇంట్లో ఉండి తలుపులు వేసుకోవడం వల్ల కబ్జాదారుల దాడి నుండి ప్రాణాలు దక్కించుకున్నారు. ఈ విషయమై భవానీపురం సిఐకి ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటివరకు కేసు

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సత్యబాబు, తదితరులు

నమోదు చేయకుండా కాలయాపన చేయడం వల్ల వారి ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. బాధిత కుటుంబాలను సిపిఎం పశ్చిమ నగర కమిటీ సోమవారం పరామర్శించి సంఘటన స్థలాన్ని అక్కడ ఉన్న బండరాళ్లు కర్రలను పరిశీలించింది. ఈ విషయమై పశ్చిమ ఎసిపికి తెలిపామని సత్యబాబు చెప్పారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐవి.నారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు, నగర కమిటీ సభ్యులు ఎమ్‌డి మస్తాన్, అభివృద్ధి కమిటీ నాయకులు అన్వర్ భాష, మహాలక్ష్మి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

జెఇఇ ర్యాంకర్‌కు అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పటిష్టమైన ప్రణాళికతో చదివితే విజయం తేలికగా సాధ్యమవుతుందని కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. కెబిఎన్ ఫైన్ జూనియర్ కళాశాల విద్యార్థి బి.దుర్గాశశి కిరణ్ జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన సందర్భంగా సోమవారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ విస్తృతమైన అధ్యయనం, పట్టుదలతో పాటు లక్ష్యాన్ని చేరుకోవాలన్న తపన విద్యార్థులకు తప్పనిసరిగా ఉండాలన్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమ విద్యార్థి శశికిరణ్ ప్రతిభను గుర్తించి ఫీజు మినహాయింపు కలిగించినట్లు చెప్పారు. ఫైన్ కళాశాల ప్రిన్సిపాల్ టి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం నుంచే ఆన్ లైన్ టెస్ట్ ల ద్వారా సాధన చేయించినట్లు తెలిపారు. ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ కళాశాల అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. జెఇఇ ర్యాంకు సాధించిన శశికిరణ్‌ను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళయ రాజా జన్మదిన వేడుకలు

విజయవాడ : స్వర మాంత్రికుడు మేస్ట్రో ఇళయరాజా జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికలో గ్రాండ్ మ్యూజికల్ నైట్‌తో హ్యాపీ మూమెంట్స్ అండ్ ఎన్టర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ వాయిద్య కళాకారుడు సురేష్ ప్రతి ఏటా వాణీ జయరాం, మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎ రాజ్ కుమార్, గాయని కల్పన తదితర ప్రముఖులతో ఈ కార్యక్రమం నిర్వహించేవారని నిర్వాహకులు తెలిపారు. అనారోగ్య కారణాలతో సుమారు రెండేళ్ల క్రితం సురేష్ మృతిచెందినా ఆయన భార్య ప్రముఖ, సీనియర్ గాయని చందన కొనసాగించడం విశేషం అన్నారు. ఎక్కువ మంది సినీ ప్రముఖులతో ఈ సంస్థ ప్రోగ్రాములు చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా చరణ్, అనిల్, సింధు, రమ్య తదితర గాయకులు పాటలతో అలరించారు.

గీతాలాలపిస్తున్న గాయనీ గాయకులు

లైవ్ ఆర్కెస్ట్రా కీబోర్డ్ (శ్రీను, సురేశ్, రాజేష్ (పాడ్), విజయ్ పాల్, వాసు (తబలా), రామ్ కుమార్ (జాజ్), బ్రూస్లీ (సౌండ్స్) అద్భుతంగా సహకరించారు. కె.డేవిడ్ రాజ్, బి.వీరభద్రరావు, మారేపల్లి జోషి, డాక్టర్ పరుచూరి విజయ లక్ష్మి, ప్రసూనారామన్, చింతకాయల చిట్టిబాబు, డాక్టర్ కొప్పుల అశోక్ ఆనంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిగా రమాదేవి బాధ్యతలు

విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిగా కొల్లూరు రమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ బదిలీలకు అనుమతి ఇచ్చిన సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రేడ్ 1 గ్రంథపాలకుల బదిలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కొల్లూరు రమాదేవిని ఠాగూర్ స్మారక గ్రంథాలయం విజయవాడకు బదిలీ చేశారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారులపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వాహనదారులు, పాదచారులు, పిల్లలపై దాడులకు తెగబడుతున్నాయి. సోమవారం కొండపల్లి మెయిన్ బజార్లో వీధి కుక్కలు ఒక బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. కూలి పనుల కోసం ఇతర ప్రాంతం నుంచి వచ్చిన ఇటుక బట్టీ కార్మిక కుటుంబానికి చెందిన గగన్ (7)పై దాడి చేశాయి. తల్లి, సమీప పాదచారులు బాలుడిని రక్షించారు. అప్పటికే ముఖంపై తీవ్ర గాయాలవడంతో కొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి బాలుడిని తరలించారు. కుక్క కాటుకు చేసే యాంటీబయాటిక్ ఇంజక్షన్లు చేసి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పంపినట్లు కొండపల్లి వైద్యాధికారి పద్మావతి తెలిపారు. ఇప్పటికైనా కొండపల్లి మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలు, కోతుల బెడదనుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

నందిగామ ప్రభుత్వాస్పత్రిలో చలివేంద్రం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం గవర్నమెంట్ డివిజన్ ఏరియా హాస్పిటల్‌లో ఫార్మర్స్ ఫౌండేషన్ సహకారంతో నూతన చలివేంద్రాన్ని ఏపి ప్రభుత్వ విప్ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య సోమవారం ప్రారంభించారు. ఫార్మర్స్ ఫౌండేషన్ ఛైర్మన్ వైఎస్ బాబు, హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పిటల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సౌమ్య

'మసులా బీచ్ ఫెస్ట్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఇది మన ఊరు.. మన పండుగ నినాదంతో నిర్వహించే మసులా బీచ్ ఫెస్ట్ 2025ని రాష్ట్ర ప్రజలంతా విజయవంతం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ గంగాధర్‌తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాన్ని విస్తరించడం లక్ష్యంగా మంగినపూడి బీచ్ వద్ద మసులా బీచ్ ఫెస్ట్ -2025 నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు . అనంతరం బీచ్ ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలంతా దిగ్విజయం చేయాలన్నారు. సౌత్ ఇండియా లోనే అతిపెద్ద ఈవెంట్‌గా నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్ మెంట్, అడ్వెంచర్ స్ప్రోట్స్, బీచ్ కబడ్డీ, సీ కయాకింగ్ వంటివి నిర్వహిస్తామన్నారు. అలాగే బీచ్ వాలీబాల్ ఏర్పాటు చేశామని, అలాగే 2 వేల మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొననున్నారని, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ సాయిబాబు,

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి, అధికారులు

తహసిల్దారు హరినాథ్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక ప్రముఖులు కుంచే దుర్గాప్రసాద్, రొండి కష్ణ, డాక్టర్ ధన్వంతరాచారి, ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న బండి రామకృష్ణ

హరిప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : రాష్ట్ర హస్తకళల అభివద్ధి సంస్థ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పసుపులేటి హరి ప్రసాద్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ సోమవారం ఘనంగా సన్మానించారు. పసుపులేటి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియ చేయగా, ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ, జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డంరాజు, ఇతర నాయకులు కోలపల్లి గణేష్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు

6న కూచిపూడిలో యోగాంధ్ర

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం పెదపూడి జిమ్ ప్రాంగణం (కూచిపూడి)లో ఈనెల 6 తారీకున నిర్వహించే యోగాంధ్ర-25 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉయ్యూరు డివిజన్ ఆర్డీవో బి.ఎస్.హెలా షారోన్ పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగికూచిపూడి నాట్య కళా పీఠంలో సోమవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో, ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. నాట్యానికి నిలయమైన కూచిపూడి లో నిర్వహించే యోగాలో నాట్యానికి సంబంధించిన షింబాలిక్ తో మానవహారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కళా పీఠం ప్రధానాచార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు, మండల తహసిల్దార్ కే మస్తాన్, ఎంపీడీవో జే విమాదేవి పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పామర్రు : వైయస్అర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా పామర్రుకు చెందిన తాడిశెట్టి శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ ఆర్సిపి కష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని నానిని శ్రీనివాసరావు కలిశారు. పామర్రు మండల పరిషత్ ఎంపీటీసీగా వైఎస్సార్సీపీకి సీనియర్ నాయకుడుగా ఉన్న శ్రీనివాసరావు ఎంపిక పట్ల పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయ కులు దాసరి అశోక్ కుమార్,ఆరేపల్లి శ్రీనివాసరావు,బాల వెంకటేశ్వర్‌రెడ్డి, కె. వెంకటేశ్వరరావు హర్షం తెలిపారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - పామర్రు(పెదపారుపూడి) : రైతుల సమస్య లను పరిష్కరిస్తామని, అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు భరోసా కల్పించారు. సోమవారం ఉదయం ఆయన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామ పరిధిలోని పొలాల వద్ద గత వరదలకు బుడమేరు కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. వచ్చిన వరదలకు నీరు సరిగా ముందుకు పారక, కాలువ కట్టలు తెగిపోవడంతో పంటలు పూర్తిగా మునిగిపోయి నష్టపోయామని, మరల అలాంటి నష్టం వాటిల్లకుండా కాలువ కట్టలను బలోపేతం చేసి తమను ఆదుకోవాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. వాటి మరమ్మతుల కోసం ఏ ఏ నిధులు అందుబాటులో ఉన్నది జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడామని, గండ్లను పూడ్చి, కాలువ గట్ల బలోపేతానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా

పామర్రు ఎమ్మెల్యే వర్లతో కలిసి రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాలాజీ

రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేవని రైతులు కలెక్టర్ దష్టికి తీసుకురాగా, రైతులకు అవసరమైన విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, జలవనరుల శాఖ ఈఈ కిరణ్, బాపులపాడు మండలం తహసిల్దార్ వై రంగారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ జాస్తి

ప్రజాశక్తి-గన్నవరం : రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ జాస్తి విజయభూషణ్ కుమార్ (బుజ్జి) అన్నారు. మండలంలోని కేసరపల్లి ఏలూరు కాలువ కింద పంట కాలువలో పూడికతీత, గడ్డి మందు పిచికారి పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభూషణ్ కుమార్ మాట్లాడుతూ. నీటి పారుదల సక్రమ

నిర్వాహణకు కషి చేస్తున్నామన్నారు. పూడికతీత, చెత్త వ్యర్థాలు తొలగింపుపై చర్యలు చేపట్టామన్నారు. గత వైసీపీ ప్రభలిత్వం రైతులను పట్టించుకోలేదన్నారు. పంట కాలువలు పూడుకుపోయి అస్తవ్యస్థంగా మారాయన్నారు. ప్రభుత్వం పంట కాలువల అభివద్ధికి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించటంతో పూడికతీత పనులు అన్ని చోట్ల జరుగుతున్నాయని తెలిపారు. సాగునీటి సంఘం సభ్యులు చెరుకూరి బాపయ్య చౌదరి, పల్లి ధర్మనందన, బి.అప్పారావు, అన్నే అంజిబాబు పాల్గొన్నారు.

ఘంటసాల ఎఎంసి చైర్ పర్సన్‌గా కనకదుర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి కొడాలిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార సభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చైర్మన్ ని పాలకవర్గాన్ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 24 గంటల్లోనే రూ.12,400 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు సేవలు ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ నూతన చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, ఏఎంసీ డైరెక్టర్లు నాదెళ్ల వెంకట నరసయ్య, సూదాని నందగోపాల్, కోన రాజశేఖర్, అంకాని మహేంద్ర, చుండూరు రామ కోటేశ్వరరావు, గుత్తి ధనలక్ష్మి, జంజనం కోటేశ్వరమ్మ, కొక్కిలిగడ్డ సరళ కుమారి, కోలపల్లి శ్రీవర్ష, కొమరగిరి నాగిని, కుక్కల కష్ణకుమారి, ఎం.ప్రసాద్, షేక్ ఇబ్రహీంలతో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, ఏఎంసీ కార్యదర్శి బండారు హేమ సుందరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకష్ణ, తూర్పు కష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న తోట కనకదుర్గ, పాలకవర్గం

6న ఐటిఐలో మొదటి కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ కే.బీ.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ, కృష్ణాజిల్లాలో గల ప్రైవేట్ ఐ.టి.ఐ కళాశాలలో చేరుటకు ఈనెల 6వ తేదీన మొదటి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కష్ణాజిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎల్. గౌరీమణి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 10 జిపిఎ నుండి 5.5 జిపిఎ వరకు అర్హత కలిగిన విద్యార్థులు, అలాగే అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 5.4 జిపిఎ నుంచి 1.5 జిపిఎ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు మొదటి కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో గుడివాడలో గల గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో హాజరుకావాలని ప్రిన్సిపల్ గౌరిమణి తెలిపారు.

స్వచ్ఛ చల్లపల్లిలో పాల్గొన్న విక్కుర్తి శ్రీనివాస్

స్వచ్ఛ సుందర చల్లపల్లి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మోపిదేవి (చల్లపల్లి) : స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.చల్లపల్లి హైవే 216 వద్ద స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు సోమవారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో విక్కురి పాల్గొన్నారు. స్వచ్ఛ సైనికులతో కలిసి ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ చల్లపల్లిలోని జాతీయ ప్రధాన రహదారికి ఇరువైపులా గల ముళ్ళ కంపలు, చెత్తను తొలగిస్తూ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి ల ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరంజీవిని కుమారి మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ విద్యావేత్త సంఘ సేవకురాలు పి చిరంజీవిని కుమారి అస్తమయం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి వద్ద ప్రసాద్ సంతాపం తెలిపారు. ఇటీవల కాకినాడ వెళ్ళినప్పుడు వారి ఇంటిని సందర్శించగా 94 ఏళ్ళ వయసులో ఉన్నప్పటికీ తెలుగు భాషాభివద్ధికి యువతలో నైతిక అభివద్ధికి చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారన్నారు. ఆమె మతికి వ్యక్తిగతంగా తనకు తీరని లోటుగా భావిస్తూ వారి కుటుంబ సభ్యులకు బుద్ధ ప్రసాద్ ప్రగాఢ సానుభూతి తెలిపారు

పుస్తకపఠనంపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : భాషపై సామర్థ్యం పెంపొందిం చుటకు పుస్తక పఠనం తప్పని సరి అని ఏవీఎస్ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయంలో సోమ వారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కలిగించారు. వక్షాలు ఉపయోగాలు కథలు చదివించారు. టీవీకి, సెల్ఫోన్లకు బానిసలు కాకుండా పుస్తక పఠనం చేయాలని గ్రంథాల అధికారిని టి వాణి కోరారు.

మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరు

ప్రజాశక్తి - వీరులపాడు : ఇటీవల కురిసిన వర్షాలకు రుతుపవనాలు ప్రవేశించాయనే వాతావరణ సమాచారం ఆధారంగా జుజ్జూరు గ్రామంలో జామాయిల్ మొక్కలు పెద్ద ఎత్తున నాటారు. అయితే వర్షం ముఖం చాటేయటంతో మొక్కల్ని కాపాడుకోవడం కోసం వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. గత ప్రభుత్వం రైతులకు సాగునీరందించేందుకు జలసిరి పథకం ఏర్పాటు చేసింది. అన్ని గ్రామాల్లో బోరు బావులు మాత్రం ఏర్పాటు చేశారు. మోటర్లు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన బోరుబావులతో మోటారు విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఖరీఫ్ వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : డాక్టర్ కెఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం 5 రోజులుగా కంచికచర్ల గ్రామంలో విజయ వంతంగా నిర్వహించారు. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్లో రైతులు అనుసరించాల్సిన వ్యవసాయ విధానం గురించి శాస్త్ర వేత్తలు వివరించారు. వర్షాకాల దుక్కులు, నేలకు అనుగుణంగా కొత్త వంగడాలు నేల సారవంతం చేయాడానికి వివిధ సేంద్రియ ఎరువులు, పంటుకు వచ్చే వ్యాధుల నియంత్రణ భారత ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చేపథకాలు, పంట సాగుకు అయ్యే ఖర్చును ఎలా తగ్గించుకోవచ్చునేవి డాక్టర్ మహేశా, తెగ్గులు విభాగం,డా ప్రతిమశ్రీ, కలుపు యాజమాన్యం, ప్రాంతీయ పరిశోధన స్థానం, లాం ఫార్మ్, గుంటూరు, డాక్టర్ ఐ.కె.శ్రీనివాసరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్.బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 14లక్షల 19 వేల 958 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం రైతు బజార్ అన్నా క్యాంటీన్‌లో సోమవారం కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టిడిసి సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు మనమరాలి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నదానం నిర్వహించారు. నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కష్ణ కుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న సౌమ్య, దాతలు

గ్రంథాలయాల్లో విద్యార్థులకు శిక్షణ

విజయవాడ : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణ పురంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా పలు శిక్షణలు ఇచ్చినట్లు గ్రంథాలయాధికారి సంపత్‌కుమార్ తెలిపారు. బాల నీతి కథలు, దేశభక్తి గీతాలు, పుస్తక పఠనం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కే శేషు చేయించారని తెలిపారు. జనరల్ నాలెడ్జ్ ప్రభాస్ కాలేజ్ లెక్చరర్ ఇ.వి ప్రేమ్ కుమార్, మ్యాథమెటిక్స్ ట్రిక్స్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి సాయి సుబ్బన్న నేర్పించారని చెప్పారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు. అనంతరం పౌర గ్రంథాలయ సంచాలకులు ఎ.కృష్ణమోహన్ గ్రంథాలయాన్ని విజిట్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

వత్సవాయి : మండలంలోని కొనకంచి శాఖ గ్రంథాలయం వేసవి విజ్ఞాన కేంద్రం యోగా ఆంధ్ర సందర్భంగా విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. యోగ ఇన్‌స్ట్రక్టర్ కన్నీటి అశ్విని విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. విద్యార్థులు కొద్దిసేపు పాటలు పాడటం డాన్స్ చేయడం, మ్యూజికల్ చైర్స్ ఆడించారు. గ్రంథాలయాధికారి రామచంద్రుడు, ఎర్రం భాస్కరరావు పర్యవేక్షించారు.

చిత్త రంజన్ గ్రంథాలయంలో డ్రాయింగ్ వేస్తున్న విద్యార్థులు

వత్సవాయి గ్రంథాలయంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు వృక్షాసనం, తడాసనం, మండుకాసనం, వజ్రాసరం, ధ్యానం చేయించారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

వీరులపాడులో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జగ్గయ్యపేటలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - వీరులపాడు : కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఇన్చార్జి తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. మండలంలో జుజ్జూరు కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఈ వినతిపత్రం అందజేశారు. రైతుకు కౌలుకార్డు ఇవ్వాలని భూ యజమాని సంతకం తొలగించి గ్రామసభల ద్వారా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు ప్రతికౌలు రైతుకూ ఇవ్వాలని కోరారు. ఒసి కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వాలని అన్నారు. వాస్తవ సాగుదారుల పేరు మీదే ఇ-క్రాఫ్ట్ నమోదు చేయాలన్నారు. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలన్నారు. రైతులు సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలివ్వాలని కోరారు. కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, పల్లికంటి విల్సన్, తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు. **జగ్గయ్యపేట :** కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మనోహర్‌కు కౌలు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ళ శేషు, వివి రాంప్రసాద్, కోటా కష్ణ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మైలవరం : రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పుల్లూరు హరీష హోటల్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామానికి చెందిన బండారు బాలకృష్ణ ద్విచక్ర వాహనంపై పుల్లూరు నుండి ఇంటికి వెళ్తున్నాడు. ఎ.కొండూరు మండలం మాధవరం గ్రామానికి చెందిన నీలపాల పుల్లారావు ద్విచక్ర వాహనంపై బొర్రగూడెం గ్రామంలోని బంధువుల ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో హరీష హోటల్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలవటంతో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ విజయవాడ తరలించారు. గత రెండు నెలల క్రితం బాడవ గ్రామానికి చెందిన ఆకుతోట శ్రీనివాసరావు కూడా ఇక్కడే మినీ ఆటో ఢీకొని మరణించాడు. ఈ ప్రదేశంలో జాతీయ రహదారికి ఆనుకొని విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని బెల్టు షాపులు నిర్వహిస్తుండటంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

'వెన్నుపోటు దినం' పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈ నెల 4న జరగే వెన్నుపోటు వాల్ పోస్టర్‌ను వైసిపి ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడు పార్టీలు కలిసి కట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. దీనిపై 4న వెన్నుపోటు దినంగా పాటించి నిరసన తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రెడ్డిగూడెం మండలం వైస్ ఎంపిపి జిల్లా కార్యదర్శిలు చాట్ల రాబర్ట్, కుప్పిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో కలిసి 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాజీ శాసన సభ్యులు మొండితోక జగన్మోహనరావు సోమవారం ఆవిష్కరించారు. **ఇబ్రహీంపట్నం :** మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంలో వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జోగి రమేష్ సోమవారం ఆవిష్కరించారు.



ఇబ్రహీంపట్నంలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జోగి రమేష్

వికలాంగురాలికి ఇంటివద్ద రేషన్ అందజేత

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం జుజ్జూరు గ్రామంలో చిన్న బడ్డీకొట్టు నివాసంగా ఏర్పరచుకొని ఉంటున్న మహిళా వికలాంగురాలికి ఇంటికి వెళ్లి ఈ పాస్ మిషన్ ద్వారా వీలిముద్ర వేయించుకొని రేషన్ అందించినట్లు డీలర్ శ్రీనివాసరావు తెలిపారు. తన పరిధిలో ఉన్న లబ్ధిదారులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దే బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

మృతుని కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లికి చెందిన జనసేన కార్యకర్త బడవత్ గోపి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతిచెందాడు. మృతునికి జనసేన క్రియా శీలక సభ్యత్వం ఉండటంతో పార్టీ తరపున విజయవాడలో రూ.5 లక్షల చెక్‌ను కుటుంబ సభ్యులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి కొణిదెల నాగబాబు, హరిప్రసాద్ సోమవారం తమ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ, తదితరులున్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి హనిమీ రెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత చలివేంద్రం శిబిరం గత 30 రోజులుగా కొనసాగుతుంది. సోమవారం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ తేజస్విని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవిలో ఉచిత చలివేంద్ర శిబిరాన్ని ఏర్పాటు చేసి మజ్జిగ, కూలింగ్ వాటర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి తిరుపతిరెడ్డి, కోట వేణుగోపాల్ రెడ్డి, ఐ నీడ్స్ పుల్లారెడ్డి, ఏ చంద్రం, మల్లికార్జున్‌రావు, మల్లికార్జున్ రెడ్డి మనోహర్ పాల్గొన్నారు.

త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో చిన్నారులతో కూచిపూడి నృత్యం నిర్వహించారు. భారతి కూచిపూడి నృత్యంతో చిన్నారులు అలరించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ,
- గుడివాడలో ఏడు వేల మందితో యోగాంధ్ర

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అన్నారు. సోమవారం యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో వివిధ అసోసియేషన్లు, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు సుమారు 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, తదితరులు పాల్గొని ప్రజలతో పాటు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డియస్పి ధీరజ్ వినీల్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సంస్థల సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న ఎంఎల్ఎ వెనిగండ్ల, కలెక్టర్ బాలాజీ, ఎస్పి గంగాధరరావు తదితరులు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఆదాయం రూ.14.69 లక్షలు

ప్రజాశక్తి-మోపిదేవి : రెండు తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సుబ్రహ్మణ్య క్షేత్రంగా పేరు గాంచిన మోపిదేవికి భక్తులు ఆదివారం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సుమారుగా ఆదివారం ఒక్క రోజు మాత్రమే 15,593 భక్తులు శ్రీ స్వామిని దర్శించుకున్నారు. శాశ్వత అన్నదానం నిమిత్తం రూ.55,234, నిత్య అన్నదానం నిమిత్తం రూ. 1,13,601 విరాళం గా వచ్చాయి. కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా -31,320 రూపాయలు, ప్రసాదం(లడ్డు, పులిహోరా -) విక్రయం ద్వారా -రూ.1,92,085 దర్శనం ద్వారా వచ్చిన రుసుము 87,250 రూపాయలు, స్వామి వారికి వివిధ సేవా టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము రూ.9,90,410 కలిపి మొత్తం రుసుము 14,69,900 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ సంయుక్త కమిషనర్ దాసరి శ్రీ రామ వర్రప్రసాదరావు స్పష్టం చేశారు. దేవస్థానం చరిత్రలో ఇదో రికార్డు ఆదాయం అని పేర్కొన్నారు.

7న పాటల పోటీలు

ప్రజాశక్తి - పామర్రు : పద్మశ్రీ ఘంటసాల, ఎన్టీఆర్ సంగీత కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 7న శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గోసాల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై అమర గాయకుడు ఘంటసాల పాటల పోటీలు జరుగుతాయని కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ సోమవారం తెలిపారు. ఈ పోటీలలోగెలుపొందిన వారికి మెమెంటోతో పాటుగా ప్రథమ బహుమతిగా 15 వందలు, ద్వితీయ బహుమతి వెయ్యి, తృతీయ బహుమతి 500 రూపాయలతో పాటుగా 4 కన్సోలేషన్ బహుమతులు అందించనున్నామన్నారు. ఔత్సాహిక గాయకులు దీనిలో పాల్గొనాలని ఆయన కోరారు.

మహానాడు సైకిల్‌యాత్రికునికి సత్కారం

మునేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మునేశ్వరరావు లాంటి కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముకని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద నాగమణి ఈశ్వరరావును సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి కోడూరు మండలం నుంచి 388 కిలోమీటర్ల సైకిల్ పై వెళ్లిన దూళిపూడి పట్టుదల ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కోడూరు నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు బం డే శ్రీనివాసరావు, మెం డు లక్ష్మణరావు, పార్టీ నాయకులు కర్ర సుధాకర్ మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు

కనపర్తిని సత్కారం : అవనిగడ్డ నియోజక వర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావును చల్లపల్లి మండలం మాజేరు టిడిపి నాయకులు అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. మట్ట నరసయ్య, చిల్లిమంత శ్రీనివాసరావు, యార్లగడ్డ శేష, మొత్యూరి అంకాలరావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-మోపిదేవి : యోగాంధ్ర కార్యక్రమాలు సోమవారం మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గా వాణి ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి కార్యాలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతకు బహుమతులు అందజేశారు. మొదటి విజేత గా పీతా సుమతి (మోపిదేవి) రెండవ విజేత గా కందుల శ్రీలత (వెంకటాపురం) మూడవ విజేతగా తుమ్మా లక్ష్మీ (వెంకటాపురం) ఎంపికయ్యారు. కార్యాలయ పర్యవేక్షణ అధికారి పాండు రంగారావు, మోపిదేవి గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు పాల్గొన్నారు

తెంపల్లిలో జోరుగా మట్టి వ్యాపారం

- అనుమతుల పేరుతో జేబులు నింపుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో జోరుగా మట్టి వ్యాపారం సాగుతుందని రైతులు చెబుతున్నారు. చెరువులో మట్టి తీయడం ద్వారా లోతు చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మట్టి తవ్వకాలకు అనుమతులు ఇప్పించారు. సందెట్లో సడే మియ అన్నట్లుగా.. గ్రామస్థాయి టిడిపి నాయకులు మట్టి తరలింపును వ్యాపారంగా చేసుకుని జేబులు నింపుకుంటున్నారని రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. చెరువులో మట్టిని గ్రామంలోని ఖాళీ ప్రదేశాలలోకి తోలుతున్నారు. ఆ తర్వాత ఫ్లాట్లు వేసి వాటిని విక్రయాలు చేస్తున్నారు.

మల్లాయవాగు పూడ్చివేత... అడ్డుకున్న రైతులు

రైతుల పొలాలకు సాగునీరు అందించే మల్లాయ చెరువుకు నీరు వచ్చే వాగును ఓ వ్యక్తి పూడ్చివేసే కార్యక్రమానికి తెర తీశాడు. పక్కనే ఉన్న తుమ్మలచెరువులో మట్టితోవుతున్నారని తెలుసుకున్న ఆవ్యక్తి వచ్చి ప్రొక్లెయిన్ యజమాని నడ్డి రాజుతో ఒప్పందం గుర్తుకుని హుడావుడిగా ట్రాక్టర్లతో మట్టిని తోలించి వాగును సగం పైగా పూడ్చివేశాడు. ఈ విషయం తెలుసుకున్న తెంపల్లి రైతులు హుటాహుటిన వాగు వద్దకు వెళ్లి సదరు వ్యక్తిని నిలదీశారు. వాగులో మట్టి వేస్తే వరద నీరు చెరువులోకి ఎట్లా వెళుతుందని ప్రశ్నించారు. నీరు ఎగదన్ని పొలాలను ముంచేస్తుందని మండిపడ్డారు. విచిత్రం ఏమంటే ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా వాగును పూడ్చి వేస్తున్నాడు. వెంటనే పనులు నిలిపివేయాలని రైతులు ఆగ్రహించడంతో సదరు వ్యక్తి వెళ్లిపోయాడు. రెవెన్యూ అధికారుల వద్ద గానీ, పంచాయతీ వద్ద గానీ, చెరువు సంఘం వద్ద గానీ అనుమతులు తీసుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్థాయి నాయకులు పనిగట్టుకుని మట్టితవే కార్యక్రమానికి పూనుకున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే మా ప్రభుత్వంలో మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ గ్రామ నాయకులు చెబుతున్నట్లుగా స్థానికులు తెలుపుతున్నారు.

నడ్డి రాజు... రూటే వేరు...

గ్రామంలో పోలవరం గట్టు.. చెరువులు.. వాగుల్లో.. మట్టి కావాలంటే నడ్డిరాజుని సంప్రదిస్తే చాలు... రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. డోజర్లు, ట్రాక్టర్లు కొనుగోలు చేసి మట్టి మాఫియాను ప్రోత్సహిస్తున్నాడని గ్రామంలో ఏ రైతును అడిగిన చెప్పకనే చెప్తున్నారు. ఇతనిపై పోలీస్ స్టేషన్లో పలు కేసులు కూడా ఉన్నాయట. అది మట్టి గ్రావెల్ దొంగతనం కేసులు. రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించడంలో ఇతను దిట్ట అని గ్రామంలో ప్రచారం ఉంది.

పంచాయతీకి రూపాయి కట్టలేదు : శిరీష, సర్పంచ్

గ్రామంలో చెరువులు తవ్వుతున్న విషయం తమకు తెలియదని, తమ వద్ద ఎవరు అనుమతుల కోసం, సంతకాలు తీసుకోలేదని సర్పంచ్ తెలిపారు. ఖాళీ స్థలాల్లో మట్టి తోలు తున్న విషయం తమ దష్టికి వచ్చిందన్నారు. పంచాయతీకి ఒక్క రూపాయి కూడా కట్టడం లేదన్నారు.

తుమ్మలచెరువులో మట్టితోవుతున్న దృశ్యం

పారదర్శకంగా ఆక్రమణల తొలగింపు : తహశీల్దార్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి చేపల మార్కెట్ వరకు రోడ్డుపై సర్వే చేసి ఆక్రమణలు తొలగింపు పారదర్శకంగా జరిగిందని తహసీల్దార్ వెంకట శివయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ఆ.సర్వే నం. 451 లోకి వస్తుందనీ, తహసీల్దార్ కార్యాలయం నుండి చేపల వల మార్కెట్ వరకు ఆ.సర్వే నం. 450లోకి వస్తుందన్నారు. ఈ రోడ్డుకు సంబంధించి రెండు వేర్వేరు సర్వే నంబర్లు ఉండడం వల్ల రోడ్డుకు వెడల్పులో తేడాలు ఉన్న విషయం గమనించాలన్నారు. రోడ్ మొత్తం ఒకే వెడల్పు లో లేదని, అనే విషయం గమనించాలన్నారు. ఆక్రమణల తొలగింపు అత్యంత పారదర్శకంగా నిర్వహించామన్నారు. దీనిపై కొంతమంది అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు.

డ్రైనేజ్ పనులు పరిశీలిస్తున్న దృశ్యం

డ్రైనేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 30వ వార్డు ధనియాల పేట కొత్త కాలనీలో గత నెలలో వర్షం కురిసినప్పుడు కచ్చా డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ సమస్యను పరిష్కరించాలని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తెలిపారు. సోమవారం 30వ వార్డులో మిషన్ పంపించి కచ్చా డ్రైనేజీ ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ప్రభుత్వం జగనన్న కాలనీల్లో మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేయా లని సిపిఎం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బంటుమిల్లి మండల ఎంపిడిఒకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలోని ముల్లపరు, మల్లేశ్వరం, కొర్లపాడు, నాగేశ్వరావుపేట గ్రామాల్లో చాలామంది పేదలు జగనన్నకాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్నారని, కానీ మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకదాసుల అజయ్ ఘోష్, వంగల రాజు, శ్యాము సుందర్‌రావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో సోమవారం హోమియోపతి వైద్యులు డాక్టర్ బి. నాగేంద్ర రావు, లక్ష్మీ రమణ కుమారి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై పి సి ప్రసాద్, పెరుమాళ్ళు, సిహెచ్ రాజేశ్వరరావు, పి చిట్టిబాబు, పి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : చెస్ ఆడటం వల్ల విజ్ఞానంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందిదని గ్రాండ్ మాస్టర్ తేజేష్ అన్నారు. కానూరులోని స్కాట్ స్ప్రైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చెస్ కోచింగ్ క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రా రాష్ట్రంలో ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని యువ క్రీడాకారులు ముందుకు వెళ్లాలని అన్నారు. విజయవాడ నగరంలో ఎస్.ఆర్.ఆర్.ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చెస్‌లో శిక్షణ అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలో ప్రావీణ్యతను పెంచుకోవాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ మాట్లాడుతూ తమ స్కూల్‌లో చదువుతూ పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో నైపుణ్యతను అందించేలా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎం.ఫణి కుమార్ మాట్లాడుతూ విజయవాడ కానూరులో నిర్వహించిన. చెస్ శిక్షణ తరగతులకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందన్నారు. వివిధ ప్రాంతాల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఆర్.ఛారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి.రేణుక, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సెక్రటరీ కె.జగదీష్, స్కూల్ సిఇఒ కొడాలి జాహ్నవి పాల్గొన్నారు.

అపర్ణ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మూన్ స్టోన్ వెంచర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, గోపన్‌పల్లి–గచ్చిబౌలి రహదారి వద్ద ఉన్న దాని ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ అయిన అపర్ణ దక్కన్ టౌన్‌లో ప్రీమియం రెసిడెన్షియల్ ఎన్‌క్లేవ్ అపర్ణ మూన్‌స్టోన్‌ను ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ ఎస్.ఎస్.రెడ్డి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. రూ.2525 కోట్ల పెట్టుబడి అంచనాతో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్, అభివద్ధి చెందుతున్న నగర జనాభాకు అనుగుణంగా అత్యాధునిక, పర్యావరణ అనుకూల, విలాసవంతమైన జీవన శైలి అనుభవాలను అందిస్తుందని అన్నారు. కంపెనీ అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుందని తెలిపారు. అపర్ణ మూన్‌స్టోన్ ఆలోచనాత్మకంగా రూపొందించబడిన గేటెడ్ కమ్యూనిటీ అన్నారు. ఇది జి ప్లస్ 44 అంతస్తులతో ఎనిమిది సొగసైన హై–రైజ్ టవర్‌లను కలిగి ఉంటుందన్నారు. మొత్తం 2088 విలాసవంతమైన అపార్ట్‌మెంట్లను అందిస్తుందని తెలిపారు. 22.28 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో 2166 నుండి 3140 చదరపు అడుగుల వరకు విశాలమైన నివాసాలు ఉంటాయని తెలిపారు. సౌకర్యం, అధునాతనత రెండింటినీ కోరుకునే సమకాలీన గృహ యజమానుల ఆకాంక్షలను తీర్చడానికి ఇవి రూపొందించబడ్డాయని అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రెడ్డి వెల్లడించారు.

బంగారు బొట్టుబిళ్లలు బహూకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పెనుగంచిప్రోలులోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం అమ్మవారికి విజయవాడ చిట్టినగర్‌కి చెందిన కె.శివశంకర్ – లక్ష్మీ శ్రావణి దంపతులు 3.700 గ్రాముల బంగారపు బొట్టు బిళ్ళలు, మచిలీపట్నం రాజరత్నపురానికి చెందిన విజయలక్ష్మి 4.5 గ్రాములు బంగారపు మంగళ సూత్రాలను ఎఇఒ తిరుమలేసిరావుకు అందజేశారు. ఆలయ అధికారులు శేష వస్త్రాలతో ప్రసాదాలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ బత్తుల కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిఎస్‌సి అభ్యర్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ అన్నారు. సోమవారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం డిఎస్‌సి అభ్యర్థులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు 90 రోజులు శిక్షణ ఇచ్చిన తర్వాతే డిఎస్‌సి పెడతామని ఇచ్చిన హామీని మరచిందన్నారు. వయోపరిమితి పెంచాలని, నార్మలైజేషన్ పద్ధతి కాకుండా ఒకే పరీక్ష నిర్వహించాలని అన్నారు. టెట్ తర్వాతే డిఎస్‌సి నిర్వహించాలని, ఏడేళ్ళుగా డిఎస్‌సి కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు 45 రోజులు మాత్రమే గడువు ఇచ్చి వారిని ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అనంతరం పక్కనే మున్సిపల్ ఉద్యోగులు చేస్తున్న నిరసనలో పాల్గొన్నారు. వారి సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలన్నారు. అనంతరం ధర్నా చౌక్ నుంచి కాలినడకన బయలుదేరి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

ఆందోళన చేస్తున్న డిఎస్‌సి అభ్యర్థులు

వైద్య విద్య ప్రైవేటీకరణను విరమించాలి : పిడిఎస్‌ఒ

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన "అందరికీ ఉచిత వైద్యం, వైద్య విద్య" అనే హామీలను మరచి, ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ కార్పొరేట్ దోపిడీకి తలుపులు తెరిచిందని పిడిఎస్ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ విమర్శించారు. ఈ విధానాలు పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మధ్యతరగతి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను, విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అనుమతితో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు నిధులు సమకూర్చిందన్నారు. మొదటి విడతలో మచిలీపట్నం, ఏలూరు, విజయనగరం, రాజమహేంద్రవరం, నంద్యాలలో ఐదు కళాశాలలను ప్రారంభించారు. రెండో విడతలో ఐదు, మూడో విడతలో మిగిలిన ఏడు కళాశాలలను స్థాపిస్తామని హామీ ఇచ్చారు. అయితే, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ 17 కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పేరుతో 66 సంవత్సరాల లీజుకు (33 సంవత్సరాల తొలి దశ, తదుపరి 33 సంవత్సరాల రెన్యూవల్) ప్రైవేటు యాజమాన్యాలకు అప్పజెప్పేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఎకరాకు కేవలం 100 రూపాయల చొప్పున లీజుకు ఇవ్వడం ద్వారా ప్రజాధనాన్ని నిలువు దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. జీవో 107, 108ను రద్దు చేసి, అన్ని ఎంబిబిఎస్ సీట్లను 100శాతం ప్రభుత్వ కోటాలో భర్తీ చేయాలన్నారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని డిమాండ్ చేశారు. పులివెందుల, మార్కాపురం, మదనపల్లి, పాడేరు, ఆదోని, పెనుకొండ, అమలాపురం, బాపట్ల, పార్వతీపురం, నర్సీపట్నం, పాలకొల్లు కళాశాలలను సకాలంలో ప్రారంభించి, 1800 ఎంబీబీఎస్ సీట్లను ఎన్ఎంసీ అనుమతితో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల నిర్మాణం, నిర్వహణలో పారదర్శకతను నిర్ధారించేందుకు విద్యార్థులు, ప్రజలతో సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేశారు.

జెఇఇ ఫలితాల్లో శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐఐటి అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థులు పదివేల లోపు ర్యాంకులు సాధించారని శ్రీశ్రీనివాస గ్రావిటీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి.కౌషిక్ 1174వ ర్యాంకు, కె.మహేష్ 4,518వ ర్యాంకు వివిధ కేటగిరిల్లో 6 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ క్వాలిఫై సాధించిన విద్యార్థులను ర్యాంకులు సాధించడంలో వారి ఉన్నతికి పాటుపడిన అధ్యాపకులను పరుచూరి శ్రీనివాసరావు అభినందించారు. పది వేల లోపు 6 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించడం గర్వకారణమన్నారు.

బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బాలికోన్నత జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయురాలు కె.హేమా మాధవి తెలిపారు. ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి విద్యార్థినులకు ప్రవేశాలున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రహదారి నిర్మాణం పూర్తి చేయాలని నిరసన

ప్రజాశక్తి - మైలవరం : అసంపూర్తి రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు సమస్యను పరిష్కరించాలని వెల్వడం గ్రామస్తులు గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మైలవరం అయ్యప్ప స్వామి గుడి నుండి చంద్రాల వరకు రహదారి గతుకుల మయంగా ఉండటంతో నాలుగు నెలల క్రితం తారు రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. అయితే ఎక్కడ పనులు అక్కడే ఉండటంతో దుమ్ము ధూళి నివాస గృహాల్లోకి చేరి వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై కంకర పైకిలేచి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాలీగా తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధపడగా ముందుగానే ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రహదారిపైకి ఎవరిని రానీయకుండా అడ్డుకున్నారు. నాలుగు నెలలుగా అసంపూర్తి రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శాంతియుతంగానే అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తుంటే అడ్డుకోవడం సమంజం కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసేపు పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్ గ్రామస్తులతో కలిసి రహదారిపై ధర్నాకు దిగే ప్రయత్నం చేశారు. దీంతో ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్‌ను, గ్రామ కార్యదర్శి పి.నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, సంధి పాము ఇస్సాకును అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామస్తులు నిరసన తెలుపుతున్న ప్రాంతానికి చేరుకున్న తహశీల్దార్ అబ్దుల్ దరియా గ్రామస్తులతో మాట్లాడారు. మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, వెల్వడంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల మధ్య నిర్ణయాన్ని తెలపాలని గ్రామస్తులు తహశీల్దార్‌ను కోరారు. అందుకు తహశీల్దార్ హామీ ఇవ్వటంతో గ్రామస్తులు నిరసన విరమించారు. స్టేషన్‌కు తరలించిన సుధాకర్, తదితరులను 3 గంటల తర్వాత విడుదల చేశారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న తహశీల్దార్

సుధాకర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ఆట పాటలతో సమ్మర్ క్యాంప్‌లో చిన్నారుల సందడి

విజయవాడ : జన విజ్ఞాన వేదిక – స్ఫూర్తి, అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగిన 15 రోజుల సమ్మర్ క్యాంప్, చెస్ కోచింగ్ క్యాంప్ చిన్నారుల ఆట పాటలతో ఉత్సాహంగా ముగిసింది. వచ్చిన అతిథులకు, పిల్లలకు, తల్లిదండ్రులకు అల్పాహారం మొదలుకొని, డెకరేషన్, డాన్సుల కంపోజింగ్, యాంకరింగ్‌తో సహా మొత్తం సమ్మర్ క్యాంపు చిన్నారు లే మొత్తం నిర్వహించడం, వచ్చిన పెద్దలందరూ ఆ కార్యక్రమాన్ని వీక్షించడం చూడముచ్చటగా జరిగింది. తారకేశ్వరి, తేజస్విని యాంకరింగ్‌తో మొత్తం కార్యక్రమానికి ఉత్సాహాన్ని నింపితే, మిగతా చిన్నారులు లిఖిత, హనీ, రూపావతి, సాహితీ, హరిప్రియ, రమ్య, డింపుల్, జైదీప్, మోహన్ గిరి, లిఖిత్, వివేక్, చెర్రీ తదితరులు వాళ్ళ ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని బోయి రవి, సిహెచ్, సుబ్బారావు, శోభన్ సమన్వయం చేశారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు, జనవిజ్ఞాన వేదిక నాయకులు వెలగా శ్రీనివాస్, కె.శ్రీనివాస్, స్ఫూర్తి బాధ్యులు మోజెస్, ఇ.సూర్యనారాయణ, హేమచంద్ పాల్గొని చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులతో ఇలా కార్యక్రమం మొత్తం నిర్వహించడం వలన వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్ క్వాలిటీస్ పెరుగుతాయని, వారు అన్ని విషయాలలో చురుగ్గా ఉండేందుకు ఇటువంటి కార్యక్ర మాలు తోడ్పడతాయని వచ్చిన పెద్దలందరూ చెప్పారు. వచ్చిన పిల్లలు, పెద్దలందరికీ అభినందనలు తెలియజేస్తూ చిన్నారుల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు

సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.